


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

- సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకుందాం : ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, నవంబర్ 6 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్నపూర్ణగా మారిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమాజిగూడలోని జయాగార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ బూత్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరువు, కాటకాలు, కష్టాలు తప్ప ఏమీ ఒరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తర్వాత అన్నివర్గాలకు మంచిరోజులు వచ్చాయని తెలిపారు. ఒకప్పుడు ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న మనం.. ఈరోజు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు పూటకో మాట చెబుతూ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని, వారి మాట నమ్మితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని, నేతన్నలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుపుతున్న సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు మహేందర్ బాబు, మహేశ్ యాదవ్, తాంద్ర మేఘన, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు

- సుపరిపాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నేత నరేందర్ నాయీ, అనుచరులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 6 : రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమప్రాధాన్యతనిస్తూ సుపరిపాలన అందించడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రజలంతా నమ్ముతున్నారని.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నాగవల్లి నరేందర్ నాయీ 20మంది అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీల పాలన ప్రజలందరికీ తెలుసునని, రాష్ట్రంలో వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ 70 ఏండ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని.. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కర్ణాటకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా తెలంగాణ లాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ మాట ఇస్తే తప్పరని.. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని ప్రజలు గమనించి.. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, పాతూరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ కార్పొరేటర్

- ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

బండ్లగూడ, నవంబర్ 6 : రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన బండ్లగూడ జాగీర్ కార్పొరేటర్ నిఖిల సంగారెడ్డి తన అనుచరులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

# ముషీరాబాద్‌లో గులాబీ జెండాను ఎగురవేయాలి

- దోమలగూడలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు
- ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 6 : ముషీరాబాద్‌లో గులాబీ జెండాను ఎగుర వేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే, ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం కవాడిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయి కృష్ణ, పానుగంటి ప్రభాకర్, సంతోష్, గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, వేణు, సంతోష్ ఆధ్వర్యంలో దోమలగూడ ఎంసీహెచ్ క్వార్టర్స్, వినాయక్‌నగర్ బీజేపీ నాయకులు చింతల హరీశ్ యాదవ్, మహేశ్, నర్సింగ్ రావు, ప్రవీణ్, శంకర్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు సంజీవ్, సురేశ్ గౌడ్, జగన్ గౌడ్, రాకేశ్, శ్రీనివాస్ యాదవ్‌లతో పాటు దాదాపు వంద మంది బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వల్లాల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, వల్లాల రవి యాదవ్, మల్లేశ్, రాము, బీమ్‌రావ్, అన్వర్, రాంచందర్, సాయి, శివకృష్ణ, వరప్రసాద్, బాబు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న కవాడిగూడ డివిజన్ దోమలగూడ ఎంసీహెచ్ కాలనీ బీజేపీ నాయకులు..

## అభివృద్ధిని చూసి.. ఆశీర్వదించండి

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబర్ 6 : అహర్నిశలు ప్రజాభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్ కోరారు. సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజాశీర్వాద సభలు, భారీ ర్యాలీలలో విస్తృతం ప్రచారం చేపట్టారు. కొంపల్లి మున్సిపాలిటీ 8వ వార్డులో రవీందర్‌రెడ్డి, కిట్టు, 6వ వార్డులో కొంపల్లి కమాన్ నుంచి గజానన్ అపార్ట్‌మెంట్ వరకు భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ జంద కుమార్ ఆధ్వర్యంలో ప్రజాశీర్వాద సభలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు పరిస్థితులు ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉన్నదో ప్రజలు గమనించాలన్నారు. నాడు మంచినీటి కోసం ట్యాంకర్ల వద్ద యుద్ధాలు జరిగేవని, సీఎం కేసీఆర్ ఇంటింటికీ భగీరథ నీటిని తీసుకువచ్చి.. ట్యాంకర్లకు పనిలేకుండా చేశారని తెలిపారు. ఏ బస్తీకి వెళ్లినా.., ఏ కాలనీకి వెళ్లినా.. మనం చేసిన అభివృద్ధే కనిపిస్తున్నదని చెప్పారు. నాలాలను పునరుద్ధరించి, రోడ్లను విస్తరించి ముంపు, ట్రాఫిక్ సమస్య లేకుండా చేశామని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 6వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి, ఆదర్శంగా మార్చామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. కుత్బుల్లాపూర్‌లో హ్యాట్రిక్ గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



కొంపల్లిలో ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పక్కన మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత తదితరులు



వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలను బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తదితరులు

## కిషన్‌రెడ్డికి ఓటమి భయం

- అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, నవంబర్ 6 : అంబర్‌పేట ప్రజలు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మరోసారి ఒడిస్తారన్న భయంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి తప్పుకున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు మాడిశెట్టి ప్రతిభ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వివిధ పార్టీలకు చెందిన 210మంది ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాంచందర్‌రాజు, ఎర్ర భీష్మాదేవ్, బి.కృష్ణాగౌడ్, జంగాల అనిల్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి

సైదాబాద్, నవంబర్ 6 : మలక్‌పేట నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి అన్నారు. సోమవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్స్ కాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల గృహ సముదాయంలో డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జగన్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి పాదయాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో బీఆర్‌ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఉన్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకున్న లబ్ధిదారులందరూ పార్టీకి అండగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రచారంలో క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. మలక్‌పేటలో గులాజీ జెండా ఎగురవేసే విధంగా ప్రతిఒక్కరూ అంకిత భావంతో కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితా రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, తెళ్ల మహేశ్‌కుమార్, మోహన్ రాజ్, సతీష్, నితేశ్, అజయ్, శ్రీనివాస్, దామోదర్, లక్ష్మి, రాధ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మలక్‌పేట ప్రొఫెసర్స్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి తదితరులు